www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 16 సెప్టెంబరు 2025



విజయవాడ సదస్సుకు కలెక్టర్ నాగరాణి


సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ఎపి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి సదస్సులో కలెక్టర్ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

'జూమ్' పాలన..!


- ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులు
- రోజంతా జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లతోనే బిజీ
- గ్రామస్థాయి నుంచి జిల్లా వరకూ ఇదే పరిస్థితి
- ప్రజల సమస్యలు వినే పరిస్థితి కరువు
- కార్యాలయాలకు వచ్చిన ప్రజల్లో తీవ్ర అసహనం
- పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదిస్తే తప్పుడు ఎండార్స్‌మెంట్లతో మూసివేత

'రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యను చెప్పకునేందుకు ఓ వ్యక్తి తహశీల్దార్ కార్యాయానికి వెళ్లాడు. సార్.. జూమ్ మీటింగ్‌లో ఉన్నారని చెప్పారు. గంటల తరబడి వేచిచూసినా సదరు అధికారిని కలవలేకపోయారు. ఒకదాని వెనుక మరో మీటింగ్ కొనసాగాయి. ఇక ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్తే సార్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నారంటూ సమాధానం చెప్పారు. దీంతో ఏం చేయాలో తెలీక ఇంటిముఖం పట్టాల్సిన పరిస్థితి నెలకొంది'.

'గ్రామంలో తాగునీటి సమస్య చెప్పకునేందుకు మండలాధికారి వద్దకు రెండు రోజులు వరుసగా వెళ్లిన వ్యక్తికి వచ్చిన సమాధానం ఒక్కటే.. సార్ మీటింగ్‌లో ఉన్నారు. సమస్య ఏదైనా ఉంటే ఆఫీసులో ఇచ్చి వెళ్లాలని చెప్పారు. జిల్లా అధికారి వరకూ వచ్చారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో బిజీగా ఉన్నారని చెప్పడంతో అక్కడ అందుబాటులో ఉన్న అధికారికి అర్జీ ఇచ్చి వెనుదిరిగారు. సమస్య మాత్రం పరిష్కారం కాని పరిస్థితి.'

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఇలాంటి ఘటనలు ఏఒక్క శాఖకూ పరిమితం కాదు. జిల్లాలోని అన్నిశాఖల అధికారుల పరిస్థితీ ఇదేవిధంగా ఉంది. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకూ రోజంతా జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లో బిజీబిజీగానే ఉంటున్నారు. ఏదైనా పని మీద అధికారిని కలవాలంటే రోజంతా వేచిచూసినా సాధ్యమవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. దీంతో కూటమి ప్రభుత్వం 'జూమ్' మంతనాల పాలన సాగిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 40 లక్షల జనాభా ఉన్నారు. ఎన్నో సమస్యలతో జనం ఇబ్బంది పడుతున్నారు. రెవెన్యూ శాఖలో భూములకు సంబంధించిన సర్వే లోపాలు, మ్యూటేషన్, పాస్‌బుక్ సమస్యలు, అన్‌క్లెయిమ్డ్ భూముల సమస్యలతోపాటు అనేక ఇబ్బందులు జనాలను వెంటాడుతున్నాయి. శానిటేషన్, తాగునీరు, రోడ్లు, ప్రభుత్వ భూముల కబ్జా వంటి సమస్యలు కోకొల్లలు. తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామంటే ఏఒక్కరూ అందుబాటులో లేని పరిస్థితి ఉంటోంది. రోజంతా మీటింగ్‌లు, వాటిపై నివేదికలు సమర్పించడంతోనే అధికారులు బిజీగా ఉంటున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తే అది పరిష్కరించకుండానే అధికారులు ఎండార్స్‌మెంట్లు ఇచ్చేస్తున్నారు. తప్పుడు ఎండార్స్‌మెంట్లు ఇస్తున్న అధికారులపై ఎటువంటి చర్యలూ లేకుండాపోయాయి. దీంతో పిజిఆర్ఎస్ అనేది తూతూమంత్రంగా తయారైంది. జిల్లా అధికారులతో రాష్ట్రస్థాయి అధికారులు, తర్వాత జిల్లా అధికారులు మండలాల అధికారులతో, అనంతరం వారంతా గ్రామస్థాయి అధికారులతో రోజంతా జూమ్, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూనే ఉంటున్నారు. దీంతో అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యటించే అవకాశం లేకుండాపోతుంది. ప్రజల గోడు వినేవారే లేకుండాపోయారు. దీంతో జనం చిన్నపాటి సమస్యపై సైతం రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో ప్రజల వద్దకే పాలన అంటూ చెప్పిన టిడిపి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత ప్రజలకు దూరంగా పాలన అన్నట్లు నడుస్తోంది.



దళారులు రంగ ప్రవేశం..

సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలను దోచుకునేందుకు దళారులు రంగప్రవేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కొంతమంది రాజకీయ పార్టీల నాయకులే ఈ వ్యవహారం సాగిస్తున్నారు. ఎంఎల్ఎతో మాట్లాడతాం. సంబంధిత అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. ఇంత ఖర్చవుతుందంటూ జనాలను పీడిస్తున్న పరిస్థితి ఉంది. రెవెన్యూ సమస్యలపై రూ.వేలకు వేలు వసూలు చేస్తున్నారు. పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశాక పరిష్కారం కావాలన్నా తమ చేతులు తడపాల్సిందే అన్నట్లు మాట్లాడుతున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం దీనికి కారణంగా చెప్పొచ్చు. పల్లెనిద్రలు, గ్రామాల్లో పర్యటించి జనంతో మమేకం కావడం వంటి కార్యక్రమాలు కనిపించడం లేదు. పింఛన్ల అందజేతలో సైతం తమకు దగ్గర్లో ఉన్న గ్రామానికి ఒక గంట వెళ్లి మళ్లీ మీటింగ్‌ల్లో బిజీ అయిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జూమ్ మీటింగ్‌ల పాలన కాకుండా, ప్రజల వద్దకు అధికారులు వెళ్లేలా పాలన సాగించాలని అంతా కోరుతున్నారు.



మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణవేణి

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మహాసభలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.కృష్ణవేణి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రభుత్వాలు మారినా అంగన్‌వాడీల బతుకులు మారడం లేదని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.కృష్ణవేణి తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) 9వ జిల్లా మహాసభ సోమవారం స్థానిక కిరాణా వర్తక సంఘం వద్ద కె.ఝాన్సీ లక్ష్మి, వి.రాణి, ప్రసన్నకుమారి, సిహెచ్.మహాలక్ష్మి, జి.అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిఐటియు జెండాను యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ ఆవిష్కరించారు. కోలాటం పాటలతో జిల్లా మహాసభ ఉత్సాహంగా ప్రారంభించారు. మూడేళ్ల కార్యకలాపాల రిపోర్టును యూనియన్ కార్యదర్శి డి.కళ్యాణి ప్రవేశపెట్టగా సభ్యులు కార్యదర్శి నివేదికను ఆమోదించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్‌వాడీలవి గొంతెమ్మ కోర్కెలు కాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగనవాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కళ్యాణి మాట్లాడుతూ గ్రాడ్యూటీ అనేక రాష్ట్రాల్లో అమలు జరుగుతున్నా మన రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామోహన్ రాయ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇస్తున్న గౌరవ వేతనం రూ.11,500లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయనని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక పక్క నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని పెట్రోలు, డీజిల్, గ్యాస్, ధరలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా అంగన్‌వాడీలు బతకడమే కష్టంగా ఉందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, జిల్లా సహాయ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగనవాడీ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న అంగన్‌వాడీలను కాదని వేరే వారితో పని చేయించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఈ మహాసభకు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జవ్వాది శ్రీను, కరెడ్ల రామకృష్ణ, లక్ష్మి, అజేయ్ కుమారి, పి.పూర్ణ, నిర్మల పాల్గొన్నారు.


సభకు హాజరైన అంగన్‌వాడీలు

పారదర్శకతతో అర్జీల పరిష్కారం

జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీనీ పారదర్శకతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితోపాటు ఇన్‌ఛార్జి డిఆర్ఒ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్.అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువ జిల్లాలో పలు ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 219 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. అధికారులు ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై సిఎంఒ నుండి అందిన ఫీడ్ బ్యాక్ నివేదిక అనుసరించి శాఖల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో డివిజనల్ స్థాయి అధికారులు ఫిర్యాదులు ఏ విధంగా పరిష్కరించారో జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. డిపిఒ ఎం.రామనాథరెడ్డి, డిఎంహెచ్ఒ జి.గీతాబాయి, డిఎస్ఒ ఎం.సరోజ, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు వింటున్న జెసి

కలెక్టరేట్ ఏర్పాటు చేయాలి

భీమవరం మార్కెట్ యార్డు స్థలంలోనే

- మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలించిన కలెక్టరేట్ నిర్మాణ సాధన కమిటీ నేతలు
- గత జిఒను అమలు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం


భీమవరం మార్కెట్ యార్డు స్థలంలోనే కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ నిర్మాణ సాధన కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా ప్రజానీకానికి అనువైన ప్రాంతంలో మార్కెట్ యార్డు ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్ నిర్మించాలని స్పష్టం చేసింది. స్థానిక మార్కెట్ యార్డు స్థలాన్ని కలెక్టరేట్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో వామపక్షాలు, ప్రజా సంఘాల నేతలు సోమవారం పరిశీలించారు. సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐయు, ఫార్వర్డ్ బ్లాక్, ప్రజా సంఘాల నేతలు భీమవరం మార్కెట్ యార్డు స్థలాన్ని అణువణువునా పరిశీలించారు. అక్కడున్న సౌకర్యాలు, భవన నిర్మాణాలకు కావాల్సిన స్థలాలు, ఇతర మౌలిక వసతుల కల్పన, రవాణా సౌకర్యం వంటి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ భీమవరం మార్కెట్ యార్డు కలెక్టరేట్ ఏర్పాటుకు అన్ని విధాల అనువైన ప్రాంతమన్నారు. కొద్దిమేర గొడౌన్స్ ఉన్నా ఎక్కువ భాగం ఖాళీగా గడ్డి, చెట్లతో నిండి ఉందన్నారు. ప్రజానీకానికి రవాణా సౌకర్యాలకు అందుబాటులో ఉన్న ప్రాంతం మార్కెట్ యార్డే తప్ప మరొకటి కాదన్నారు. సిపిఐ నాయకులు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 124 జిఒను విడదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల వల్ల శంకుస్థాపన చేయడం జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కలెక్టరేట్ నిర్మాణం మార్కెట్ యార్డు అనే ఊసే ఎత్తకుండా దీనిపై రాజకీయం చేస్తున్నారన్నారని విమర్శించారు. మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎంసిపిఐయు నాయకులు మహంకాళి, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు దండు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డులోనే నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భీమవరం ఏరియా నాయకులు మల్లుల సీతారాంప్రసాద్, పట్టణ ప్రజల సంక్షేమ సంఘం నాయకులు ఎం.వైకుంఠరావు, సిపిఎం పట్టణ నాయకులు మల్లిపూడి ఆంజనేయులు, బొక్కా సత్యనారాయణ, వడుగు వెంకటేశ్వరరావు, సిఐటియు పట్టణ కన్వీనర్ దేగల నాగు, న్యాయవాది మల్లుల శ్రీనివాస్, బజారు ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొలువులు సాధించారు.. విజేతలుగా నిలిచారు..

పేదరికం, అంగవైకల్యం ప్రతిభకు అడ్డుకాదు

ప్రజాశక్తి - ఉండి

జీవితంలో ఏదైనా సాధించడానికి కృషి, పట్టుదల తప్పనిసరిగా ఉండాలని, అంగవైకల్యం అడ్డుకారాదని ఉండి గ్రామానికి చెందిన బెహరా శంకర్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి తుది జాబితాలో తన పేరు ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను నిరుపేద కుటుంబంలో జన్మించానని, అంగవైకల్యం ఉన్నా 10వ తరగతి వరకూ ఉండి జిల్లా పరిషత్ స్కూల్లో చదువుకున్నానని తెలిపారు. ఆ తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక చదువు ఆపేసి వేరే జిల్లాకు పనికోసం వెళ్లానని, ఉండి ఆదరణ ప్రేయర్ మినిస్ట్రీస్‌కు సంబంధించి శ్యాంబాబు, ఆయన సోదరుడు తనను ఆర్థికంగా ప్రోత్సహించారని, వారి ప్రోత్సాహంతో మరలా చదువు ప్రారంభించి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజ్‌లో చదివానని, తరువాత డిఎన్ఆర్ కాలేజీలో బిఇడి పూర్తి చేశానని తెలిపారు. ఇటీవల జరిగిన డిఎస్‌సి 2025లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో ఉద్యోగం సాధించానని తెలిపారు. తనను ప్రోత్సహించి ఉద్యోగం రావడానికి సహకరించిన అందరికీ ముఖ్యంగా శ్యాంబాబు, బాబూరావుకు తదితరులకు రుణపడి ఉంటానని తెలిపారు.


బెహరా శంకర్రావు

చిన్ననాటి స్నేహితులు కొలువులు సాధించారు..

గణపవరం : మెగా డిఎస్‌సిలో 2025 మెరిట్ లిస్టులో జల్లికొమ్మర గ్రామానికి చెందిన మద్దాల నాగన్న, ఆవిడి ప్రసాద్ స్కూల్ అసిస్టెంట్స్‌కు గాను సోషల్ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగన్న, ప్రసాద్ మాట్లాడుతూ తామిద్దరం చిన్న నాటి స్నేహితులమని తెలిపారు. సబ్జెక్ట్‌లకు సంబంధించి గ్రూపు డిస్కకర్షన్ చేస్తూ ఉండే వాళ్లమని తెలిపారు. 2008లో ఎంపికై ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని చెప్పారు. అప్పటి నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు ప్రిపేర్ అవుతున్నామని, ప్రస్తుతం ఎంపికయ్యామని తెలిపారు. తాము వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన వారమని చెప్పారు. మద్దాల నాగన్న తల్లిదండ్రులు మద్దాల సూర్యనారాయణ గంగమ్మ, ప్రసాద్ తల్లిదండ్రులు ఆవిడ అప్పారావు, మహలక్ష్మి అని చెప్పారు.


మద్దాల నాగన్న


ఆవిడి ప్రసాద్

ఆధార్ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌టి కాలనీవాసుల ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

ఆధార్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీతారాంపురం సౌత్ ఎస్‌టి కాలనీలో నివాసముంటున్న యానాదులు సోమవారం స్థానిక గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ అసలు ఆధార్ కార్డు లేని వారు 19 మంది ఉన్నారని, అలాగే అడ్రస్ మార్చాల్సిన వారు 12 మంది, ఇంటి పేర్లు మార్చాల్సిన వారు 15 మంది మొత్తం కలిపి సుమారు 50 మంది వరకు ఉన్నారని తెలిపారు. ఆధార్ కార్డుల్లో అడ్రసులు సక్రమంగా లేకపోవడం, పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అట్టడుగున జీవిస్తున్న యానాదుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. గ్రామంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక సచివాలయ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, విఆర్ఒ కె.నాగేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనిగేటి చెంచయ్య, రాచగిరి ఎస్తేరు, సట్టేటి రమణ, కొండేటి రమణ, ఈగ నాగమ్మ, మేకల దావీదు, రాచగిరి సువార్త రాజు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాలనీ వాసులు


ధర్నా చేస్తున్న 28వ వార్డు ప్రజలు

నివాసాల మధ్య డంపింగ్ యార్డు వద్దు

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద 28వ వార్డు ప్రజల ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

నివాసాల మధ్య డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దంటూ సోమవారం పట్టణంలోని 28వ వార్డు ప్రజలు ధర్నా చేశారు. ముందుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆర్‌డిఒ దాసిరాజుకు వినతిపత్రం ఇచ్చారు. అక్కడ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ ప్రదర్శన చేసి, అక్కడ ధర్నా చేపట్టారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తున్న స్థలం సమీపంలో తాము అధిక సంఖ్యలో నివాసిస్తున్నామని దళితులు కమిషనర్ అంజయ్యకు విన్నవించారు. ఇక్కడ కాకుండా మరో స్థలం చూడాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలూ తీసుకున్నామని తెలిపారు. దీంతో వారంతా వద్దంటే వద్దంటూ నినాదాలు చేశారు. న్యాయం చేయాలని కోరారు. దీంతో కొద్దిసేపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి కమిషనర్ కలెక్టర్‌తో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించారు. ఈ ఆందోళనలో సువర్ణరాజు, మోసే, చదలవాడ జ్ఞాన్ ప్రకాష్, మెర్లీన్ పాల్గొన్నారు.

నరసాపురం, సఖినేటిపల్లి రేవు పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం - సఖినేటిపల్లి రేవును సోమవారం ఎంపిడిఒ వీరభద్రరావు తనిఖీ చేశారు. పంటు నిర్వహణ, ఫిట్నెస్ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్, లైఫ్ జాకెట్ల సంఖ్య, టిక్కెట్ల విక్రయాల పుస్తకాలను పరిశీలించారు. ఇటీవల నదీ ప్రవాహానికి పంటు ఓ పక్క ఒరిగినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోపై ఆయన ఆరా తీశారు. ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకూడదన్నారు. నిర్దేశించిన సంఖ్యలోనే ప్రయాణికులను, వాహనాలను ఎక్కించాలన్నారు. ఇక నుంచి తరచూ తనిఖీ చేస్తామని, ఏమైనా లోపాలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ వీరభద్రరావు

డిపిఆర్ఒ రామచంద్రరావుకు ఎడిగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా సమాచార శాఖలో డిపిఆర్ఒగా పని చేస్తున్న రామచంద్రరావుకు అసిస్టెంట్ డైరెక్టర్(ఎడి)గా ఉద్యోగోన్నతి లభించింది. ఆయనకు రాజమండ్రిలో పోస్టింగ్ ఇచ్చింది. ఒకటి, రెండు రోజుల్లో ఆయన అక్కడ విధుల్లో చేరనున్నారు. రామచంద్రరావు అత్యధికంగా దాదాపు 22 ఏళ్లపాటు ఉమ్మడి పశ్చిమ, విభజిత ఏలూరు జిల్లాలోనే పని చేశారు. టైపిస్ట్‌గా ఆయన తన ప్రస్థానం ప్రారంభించి అసిస్టెంట్ డైరెక్టర్ వరకూ ఎదిగారు. ఆయన వచ్చే ఏడాది జూన్‌లో ఉద్యోగ విరమణ చేయనున్నారు.



రోడ్డు సమస్యపై ఏడో రోజు కొనసాగిన దీక్షలు

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు నుంచి వెంప కిరాయిలకు వెళ్లేందుకు భయపడుతున్నామని ట్రక్ ఆటో యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం ఏడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ట్రక్ ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడారు. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు మారుతున్నా మొగల్తూరు వెంప ఆర్ అండ్ బి రహదారికి మోక్షం కలగడం లేదన్నారు. రహదారి ఛిద్రమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఆ రహదారి వెంబడి కిరాయిలు కూడా వదులుకునే పరిస్థితి నెలకొందని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రక్ ఆటో యూనియన్ సభ్యులు జవదుల ఆనందరావు, పొన్నపల్లి భాస్కరరావు,అడ్డాల రవి, పాలా శ్రీను, చల్లా సత్య, పడవల మణిబాబు, పొన్నపల్లి నాగరాజు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల చిట్టిబాబు, కొత్తపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న సభ్యులు

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

ఎంపిడిఒ బేబీశ్రీలక్ష్మి

గణపవరం : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం 18వ విడత సామాజిక తనిఖీ ఈనెల 16వ తేదీ మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబీశ్రీలక్ష్మి సోమవారం తెలిపారు. ఏడాది కాలంలో మండలంలో జరిగిన పనులపై తనిఖీ జరుగుతుందని చెప్పారు. మండలంలోని సర్పంచులు, మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు కావాలని అన్నారు.

జెడ్పి పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం

పాలకొల్లు రూరల్ : మండలంలోని అరట్లకట్ట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు పివిఎస్.సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ హిందీ భాష ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. హిందీ భాషతోపాటు ఇతర భాషలను నేర్చుకుని భాషపై పట్టు సాధించాలని తద్వారా భవిష్యత్తు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వ్యాసరచన, పాటల పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి, ప్రదర్శనలో ప్రావీణ్యం కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు కె.నారాయణ రావు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించండి

ఎంపిడిఒకు స్థానికుల వినతి

కాళ్ల : కాళ్ల గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని 1, 2వ వార్డు ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం కాళ్ల మండలపరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జి.నాగేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. శని, ఆదివారాల్లో భారీ వర్షం కురవడంతో రోడ్లమీద మురుగు పారుతుందని, రోడ్లపైకి రావాలంటేనే వృద్ధులు, చిన్నపిల్లలు, వికలాంగులు భయపడుతున్నారన్నారు. మురుగు నీటి నిల్వల కారణంగా ప్రజలు రోగాలబారిన పడుతున్నారని అధికారులకు విన్నవించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులు కోరారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ఆర్‌డిఒ దాసిరాజు

నరసాపురం : పిజిఆర్ఎస్‌లో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 40 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించినట్లు ఆర్‌డిఒ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఒక వినతి అందిందని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. మండలంలోని శేరేపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన భూమికి సర్వే నిర్వహించాలంటూ కోరుతూ ఒక వినతి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాని, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయిని లిల్లీ ఫ్లోరెన్స్ అనారోగ్యంతో మృతి

ఉండి : విశ్రాంత ఉపాధ్యాయిని చిట్టూరి లిల్లీ ఫ్లోరెన్స్(89) ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందినట్లు వారి కుమారుడు ఉండి రూరల్ బ్యాంక్ త్రిసభ్య కమిటీ మాజీ సభ్యులు చిట్టూరి రత్నరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ లిల్లీ ఫ్లోరెన్స్ ఉండి శ్రీగాంధీ మెమోరియల్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఉద్యోగ విరమణ చేశారని, ఆమె భర్త చిట్టూరి సుందరరావు చెరుకువాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేశారని, ఆయన మూడు సంవత్సరాల క్రితం వృద్ధాప్యంతో మరణించారని అన్నారు. లిల్లీ ఫ్లోరెన్స్‌కు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. లిల్లీ ఫ్లోరెన్స్ మరణం వారి కుటుంబానికి, ఉపాధ్యాయ వృత్తికి తీరని లోటని తెలిపారు.

యువతకు ఆదర్శంగా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

ఉండి : మానవసేవే మాధవ సేవగా భావించి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు నిరుపేదలకు సేవ చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో భీమవరం మ్యాక్స్‌విజన్ కంటి ఆసుపత్రి, ఇంపీరియల్ ఆసుపత్రుల సౌజన్యంతో ఉండి నిమ్మలపేటలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కరిమెరక నాగరాజు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట సాయిరాం తన స్నేహితులతో ఒక సముదాయంగా ఏర్పడి ఉండి పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేస్తూ వారి ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్నాడన్నారు. యువత చేసే కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని, తన వంతు సహకారం అందిస్తానని నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంపీరియల్, మ్యాక్స్ విజన్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎర్రకాలువ వరద ప్రవాహం తగ్గుముఖం : తహశీల్దార్

తాడేపల్లిగూడెం : ఎర్రకాలువ వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినట్లు తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నందమూరు అక్విడేక్టు వద్ద ఆదివారం 28.9 అడుగులు ఉండగా సోమవారం సాయంత్రానికి 25 అడుగులకు చేరుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు తెలిపారు. మాధవరం కాజ్ వే వద్ద సోమవారం ఉదయం ఆరు అడుగుల ఉన్న నీటి ప్రవాహం సాయంత్రానికి ఒక అడుగు మేర తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదము లేదని, మాధవరం నుంచి కంసాలి పాలెం మీదుగా నిడదవోలు రాకపోకలు సాగించే ప్రయాణికులు నీటి ప్రవాహం తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు

తాడేపల్లిగూడెం : జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి(ఐసిఎఆర్) ఎంఎస్‌సి ప్రోగ్రాంలో ప్రవేశానికి గాను జరిపిన పోటీ పరీక్షల్లో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీరిలో పార్వతీపురం కాలేజీలో బిఎస్‌సి(హానర్) హార్టికల్చర్ ఈ సంవత్సరం పూర్తి చేసుకున్న బివివి.సత్యనారాయణ మొదటి ర్యాంకును, ఎం.నవ్యలక్ష్మీ 11వ ర్యాంకును కైవసం చేసుకోగా, వెంకట్రామన్నగూడెం కాలేజీకి చదివిన విద్యార్థులు పి.జ్యోతిర్మయి 5వ ర్యాంకు, ఎ.గంగా వరప్రసాద్ 14వ ర్యాంకు, ఎ.వీరసూర్యపవన్ 30వ ర్యాంకులను సాధించారని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

తణుకు : సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక గురువుగా నిరంతరం ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది, మార్గదర్శిగా నిలిచి రెండో రాష్ట్రపతిగా పనిచేసిన వ్యక్తి అని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం తణుకులోని పద్మశ్రీ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) ఆధ్వర్యంలో తణుకు జోన్ పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు జోన్ పరిధిలోని దాదాపు 2 వేల మంది ఉపాధ్యాయులు ఉంటే వారిలో అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన 57 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ నాయకులు బూరుగుల్లి వేణుగోపాలకృష్ణ, ప్రగతి రాజా, అనపర్తి ప్రకాశరావు, ఎల్‌కె.త్రిపాఠి, విద్యాకాంత్ పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినికి వాకర్స్ క్లబ్ ఆర్థిక సాయం

పాలకొల్లు : పోడూరు మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన గోగులమండ సుమతి తల్లిదండ్రులిద్దరూ అనారోగ్యంతో మృతిచెందారు. బంధువుల సాయంతో పాఠశాల, ఇంటర్ విద్య పూర్తి చేసింది. ఇంటర్‌లో 800 మార్కులు పొంది నర్సింగ్ డిప్లొమాలో జాయిన్ అయ్యి ఆర్థిక పరిస్థితి వల్ల ఫీజు చెల్లించడం కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు వాకర్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం కొత్త కుళాయి చెరువు వద్ద రూ.8 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు పాల్గొన్నారు.

మూగజీవాల మృత్యువాతపై ఫిర్యాదు

కాళ్ల : మండలకేంద్రమైన కాళ్ల పశువైద్యశాలలో వైద్యులు లేక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని గ్రామంలోని పాడి రైతులు సోమవారం పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ బదిలీపై వెళ్లారన్నారు. సుమారు 6 నెలలుగా పూర్తి స్థాయిలో వైద్యులు లేరని ఆరోపించారు. ఇన్‌ఛార్జిగా ఉన్న అధికారి ఆసుపత్రికి ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలోని సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యాన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ) భారత ప్రభుత్వ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సాయి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కృషి, పట్టుదల ఒక ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా గొప్ప లక్షణాలను సాధించవచ్చని ఆయన తెలిపారు. సివిల్ విభాగానికి ప్రాజెక్టుల విషయంలో తప్పనిసరిగా సహకారం అందిస్తామన్నారు. కాలేజీ ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ ఎ.శ్రీహరి, ఎంవి.రామచంద్రారావు, కాలేజీ ప్రిన్సిపల్ ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్ పాల్గొన్నారు.

వీరవాసరం : మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచ ఖ్యాతి చెందిన ఇంజినీర్‌గా ఖ్యాతి గడించారని, ఆయన చేసిన సేవలు, సాంకేతిక విజ్ఞానాన్ని నేటి యువ ఇంజనీర్లు నేర్చుకోవాలని వీరవాసరం కళాపరిషత్, కాపు సర్వీస్ క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ అన్నారు. ఇంజినీరింగ్ డేను సోమవారం వీరవాసరం కళాపరిషత్, వీరవాసరం కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరవాసరం నాటి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి నేటి ఆర్‌అండ్‌బి మండల ఇంజనీర్ మూర్తిని ఘనంగా సన్మానించారు. మూర్తి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య జయంతి రోజున తనకి జరిగిన సన్మానం జీవితాంతం గుర్తు పెట్టుకుంటానన్నారు. ఎందరికో విద్యాదానం చేసిన పాలిటెక్నిక్ కాలేజీ మూసివేయడం పట్ల ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.లక్ష్మీ కళ్యాణి, భీమవరం కళాపరిషత్ అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్, కెవిఎల్.ప్రసాద్, కుంచె వేణు, అన్నపూర్ణ, గుండా స్వాతి, పాలా మహేంద్ర పాల్గొన్నారు.

పలుచోట్ల ఇంజినీర్లకు సత్కారం

ఉండి : దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమైనదని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాదరాజు అన్నారు. సోమవారం ఉండిలోని లయన్స్ ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన జాతీయ ఇంజినీర్ల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా రుద్రరాజు నరసరాజు, ముదునూరి శివరామరాజు మాట్లాడుతూ యువ ఇంజినీర్లకి మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తి ప్రధాత అన్నారు. రిటైర్డ్ హౌసింగ్ ఎఇ దాట్ల రామకృష్ణంరాజు, విద్యుత్ శాఖ ఎఇ పులగం శ్రీనివాసరావులను సత్కరించారు. కార్యక్రమంలో కాగిత మహంకాళీ, కన్నెగంటి రూత్ కళ, సత్తి బ్రహ్మారెడ్డి, భూపతిరాజు హరనాధరాజు, పెన్మెత్స వెంకట జగన్నాధరాజు, గొట్టుముక్కల రాము పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : శ్రీవాసవీ ఇంజినీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఆచార్యునిగా, రీసెర్చ్ విభాగం డీన్‌గా పనిచేస్తున్న డాక్టర్ వంకమమిడి శ్రీనివాస నరేష్‌కు దిఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) రాష్ట్ర సెంటర్ గౌరవ అవార్డు, విశిష్ట ఇంజనీర్(అకాడమిక్స్) అవార్డు-2025ను ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకర్‌రావు తెలిపారు. ఇంజినీర్స్ డే సందర్భంగా సోమవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణా విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ రాంజీ, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గోకరాజు గంగరాజు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేసారన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

పాలకొల్లు : స్థానిక బిఆర్ఆర్, జికెఆర్ ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా జాతీయ ఇంజినీర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ ఇంజినీర్స్ తుమ్మలపల్లి సుబ్బారావు, వలవల రవీంద్రనాథ్ విచ్చేసారు. వీరిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడారు. కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్.మూర్తి, సీతారామరావు, ఛాంబర్స్ సెక్రెటరీ కటారి నాగేంద్ర కుమార్, ట్రెజరర్ ప్రవీణ్ భాను, గవర్నింగ్ బాడీ మెంబర్స్ పాల్గొన్నారు.

యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎం కన్వెన్షన్‌లో ఇంజనీర్లు ఎంవి.శర్మ, పోలిశెట్టి పెద్దిరాజు, నల్లమోతు ప్రసాద్‌లను సన్మానించారు. క్లబ్ కార్యదర్శి గుండుమోగుల వీరాస్వామి, కోండ్రెడ్డి సూరిబాబు, మద్దాల వాసు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని అగ్రహారంలో ఉన్న వివేకా ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మధు, విద్యుత్ శాఖ ఎఇ జె.ప్రభాకర్ రావు, టెలికాం జెఇ ఎల్‌బివి.అప్పలాచార్యులను ఘనంగా సత్కరించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యు.షారోన్, పుష్ప రాంబాబు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



వీరవాసరంలో మూర్తిని సత్కరిస్తున్న కళాపరిషత్ సభ్యులు



నరసాపురం : మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

కూలీలను ఇబ్బంది పెట్టడం తగదు

వ్యకాస జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ

ప్రజాశక్తి - తణుకు

ఉపాధి హామీలో అవినీతి లేకుండా చేస్తామని కొత్త కొత్త యాప్ లు తీసుకొచ్చి కూలీలను ఇబ్బందులకు గురిచేయడం తగదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్ర రావు, ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండలం 3వ మహాసభ తణుకు అమరవీరుల భవనంలో బండారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ ప్రారంభానికి ముందుగా సంఘ పతాకాన్ని మద్దూరి సూర్యనారాయణ ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో సత్యనారాయణ, సోమరాజు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 11 సంవత్సరాలుగా ఉపాధి హామీని ఎత్తివేయడానికి ఉపాధి హామీలో అధికంగా అవినీతి జరుగుతుందని చెబుతూ కొత్త యాప్ తీసుకు వస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇప్పటికే ఉపాధి హామీలో ఉన్న యాప్‌ల వల్ల కూలీలు చాలా ఇబ్బందులకు గుర వుతున్నారని వారు తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు పూర్తయిపోయి పనుల కోసం ఎదురు చూస్తున్న కూలీలకు తక్షణం అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా బండారు వెంకటేశ్వరరావు, సభ్యులుగా ఇళ్ల వరలక్ష్మి, విశ్వనాథం సుబ్బారావు, వెంద్ర రేణుక, పితాని వెంకటేశ్వరరావు, కత్తుల మేరీ, కారంకి రాజు, వేంద్ర నరసింహామూర్తి ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకట బసవయ్య, వీరవల్లి వరలక్ష్మి పాల్గొన్నారు.



కన్వీనర్ వెంకటేశ్వరరావు

మహిళా పక్షపాతి చంద్రబాబు

టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు

ఉండి : ప్రభుత్వం అందించే ప్రతి పథకానికి మహిళలను అనుసంధానం చేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డ్వాక్రా సిసి ఎన్.కన్యాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన మన డబ్బులు-మన లెక్కలు అనే పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరిమెరక నాగరాజు పాల్గొని మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు మరింత రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రతి డ్వాక్రా మహిళా సెల్‌ఫోన్‌లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ప్రతి నెల డ్వాక్రా రుణం ఎంత కడుతున్నారు? ఇంకెంత కట్టాలి అనే అంశాలు ఫోన్ ద్వారానే తెలుసుకునేందుకు వీలవుతుందని, దీనివల్ల డ్వాక్రా రుణాలలో మోసాలు జరగకుండా ఉంటాయని వారు వివరించారు. టిడిపి గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక చివెనింగ్ స్కాలర్‌షిప్‌కు నవీన్‌కుమార్

తణుకు : ప్రతి ఏటా యూకే ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక చివెనింగ్ స్కాలర్ షిప్‌కు తణుకు 11వ వార్డుకు చెందిన ముళ్లపూడి నవీన్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ నవీన్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లక్ష మంది స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారిలో వెయ్యి మందిని ఎంపిక చేయగా భారత్‌కు 52 మంది కాగా ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి నవీన్‌కుమార్ ఒక్కరే అన్నారు. భవిష్యత్తులో యువతకు నవీన్‌కుమార్ స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

పాలకొల్లు : రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అటువంటి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 83 మందికి వైద్య సాయంగా రూ.32 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, ధనాన్ని ప్రకాష్, మండాది అవినాష్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : అనారోగ్యానికి గురై ఆస్పత్రి వైద్య ఖర్చులకు ఇబ్బంది పడే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం వంటిదని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం బి.కొండేపాడు గ్రామానికి చెందిన అరుగు సత్యవతికి రూ.23,920, కస్పా పెంటపాడు గ్రామానికి చెందిన వీరాబత్తుల వెంకట మహాలక్ష్మికి రూ.37,378, చిన్న తాడేపల్లి గ్రామానికి చెందిన నందమూరి సాయి లక్ష్మికి రూ.1,62,000 సోమవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం ఆయన కార్యాలయంలో అందించారు.

సొసైటీల బలోపేతానికి కృషిచేయాలి : ఎంఎల్ఎ

తణుకు : సొసైటీలు అందించే సేవలు రైతులకు ఉపయోగకరంగా ఉంటున్నాయని, వీటిని మరింత బలోపేతం చేసే దిశగా త్రిసభ్య కమిటీలు కృషిచేయాలని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో త్రిసభ్య కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఆరిమిల్లి శ్రీనివాస్, తణుకు ఎంసి ఛైర్మన్ కొండేటి శివ సభ్యులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

గణపవరం : శక్తి యాప్‌పై ఆడపిల్లలు అవగాహన కలిగి ఉండాలని నిడమర్రు సిఐ నక్కా రజనీ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ వద్ద బాలికలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. స్కూల్ వద్ద ఎవరైన ఈవ్ టీజింగ్‌కి పాల్పడితే ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. కార్యక్రమంలో గణపవరం ఎస్ఐ ఆకుల మణికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం'

తాడేపల్లిగూడెం : నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అధ్యక్షురాలు డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హేమగిరి పాఠశాల విద్యార్థులు, మహిళా సభ్యులు, ఉపాధ్యాయులు మారథాన్ వాక్ నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. కె.మేరీ వజ్రమ్మ, కనకదుర్గ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE OF KRISHNAGIRI
I.A. No. 5/2025
in
O.S. No. 617/2024

S. Suresh, S/o. Subramani,
Door No. 5/33, Maharaja Kalayana Mandapam Backside, Kalas Nimithakara Street, Vellore Town and District.
... Petitioner/ Plaintiff.
-Vs-
1. Mr. Patsamatla Satyanarayana Raju, S/o. Patsamatla Satyanarayana Raju, Door No. 3-42, Nidamarru, Chinanindra kolanu, West Godavari District, Andhra Pradesh - 534 406.
2. Mr. Boyini Naresh, S/o. Narasimhulu, Door No. 9-237, K.B.R. Colony, Bollaram Village, Aie Bollaram S.O., Medak, Andhra Pradesh - 502 325.
... Respondents/ Defendants12 & 13

NOTICE

The Plaintiff has filed the above suit for partition, permanent injunction and for other reliefs. The above suit is posted to 18.09.2024 on 10.30 AM for your appearance. If you have got any objection, you can do so either in person or through your counsel, and make your objections, failing which order will be passed in the above application.

/COURT ORDERS/
R. Venkataswamy, B.Sc., LL.B.,
Advocate, Krishnagiri.
Cell: 9443237293.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 65/2025

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Palakollu** Branch Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
GUBBALA VENKATESH & others **...Opponents**
OPP1. GUBBALA VENKATESH S/O NARASIMHULU D.NO: 4-76,5th WARD YALLAVANI GARUVU PALAKOLLU WG DIST AP
OPP2.Thota Jaya Rangarajeswari DNO: 24-7-2 Mark Pet, Palakollu, WG Dist AP.

పై నంబరు దావాలో అపోనెంట్స్**OP1, OP2,** అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 110/2014

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Pengunda Branch** Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
D.V.N.S DEVI PRASAD & others **...Respondents/Opponents**
OPP1. V.N.S.DEVI PRASAD S/O MURALI KRISHNA GOLLA GUDEM STREET PENUGONDA .W.G.DT
OPP2. KANDIKATLA SURESH BABU S/O BABAU RAO D.NO 1-129 KAZA ELAMANCHILI MANDALAM W.G.DT
OPP3. K.V.V.S.MURTHY S/O RAMA MURTHY PRAKASAM VEEDHI PENUGONDA W.G DT
OPP4. BOLLA NAGENDRA KUMAR S/O ADHI NARAYANA BACK SIDE HIGH SCHOOL RAYAKUDHURU, VERAVASARAM MANDALAM W.G.DT

పై నంబరు దావాలో అపోనెంట్స్ **OP1,OP2,OP3,OP4,** అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 80/2025

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Penugonda Branch** Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
PABBISETTI UPENDRA VENKATA SUBBARAO & others **...Respondents/Opponents**
OPP3.Kota Surya Venkata Hanuman Mruthyam Jayaram S/o Maha lakshmi Prasad H.No 7-168, Ilaparru Road, Sidhatham, Penugonda Mandalam, W. G.Dist.AP.

పై నంబరు దావాలో అపోనెంట్స్**OP3,** అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 69/2025

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Penugonda Branch** Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
KOMPELLI VENKATA SATYA LAKSHMI NARASAMAMBA & others **...Respondents/Opponents**
OPP1. Kopella Venkata Satya Lakshmi Narasamamba W/o. K Venkata Subramanyam Ravi Kumar H No 16-50 Rajula Colony Subramanya Swamy Temple Street Jangareddy Gudem Mandal WG Dist AP.
OPP2. Kanaklala Syamala W/o. Suri Babu D No 23-564 Meda Vari Street Jangareddy Gudem WG Dist AP.
OPP3. Allam Srilatha W/o Satya Siva Prasadh D No 1-78 Allam Vari Street Jangareddygudem WG Dist AP.

పై నంబరు దావాలో అపోనెంట్స్ **OP1,OP2,OP3,**అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 229/2015

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Penugonda Branch** Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
P.V.RATNA KUMARI & others **...Opponents**
OPP1. P.VENKATA RATNA KUMARI S/O PANDU RANGA RAO D NO 1-69 BLOCK-1, PODALADA ITTAGAVARAM MANDALAM W.G.DT
OPP3. V.V.M.S.V.PRASAD S/O THIRUMURTHULU D.NO 10-97 VENDRA VARI STREET PENUGONDA W.G.DT
OPP4. VENDRA VENKATA RAMANA S/O THIRUMURTHULU D.NO 10-97 VENDRA VARI STREET PENUGONDA W.G.DT

పై నంబరు దావాలో అపోనెంట్స్ **OP1, OP3,OP4,**అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F. No. 190/2015

Between:-
M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's **Penugonda Branch** Assistant Manager(Legal) **...Disputant**
VERSUS
N.NAGA RANI & others **...Respondents/Opponents**
OPP2.Gujji Venkata Giri Babu S/o VENKATA RAO ASST T.W.A.H. SCHOOL JILLEGUDEM JEELUGUMILLI M PAMILAVARI GUDEM, W.G.DT
OPP3. KANAKALA SYAMALA D/O RAJAYYA D.NO 23-56 MEDICAL SUPERINTENDENT AREA HOSPITAL JANGAREDDYGUDEM (M) W.G.DT

పై నంబరు దావాలో అపోనెంట్స్ **OP2,OP3,**అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025**వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం **10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్పూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ శ్రీమతి సుంకవల్లి నాగమణి, W/o. దిలీప్ కుమార్, నిమ్మగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, వారు ఆమె తాలూకా దస్తావేజు యొక్క లింక్ డాక్యుమెంటు, దాఖలు దస్తావేజు నెం. **3028/2010** తేది. 15-05-2010 సం.రం మార్గంమధ్యమున పోయినది. కావున దొరికినవారు వెంటనే ఈ దిగువ చిరునామాకు అందజేయవలసిందిగా కోరుచున్నాం.

ఏలూరు
ది. 15-9-2025
పి.యస్. చంద్
అడ్వకేటు
అశోక్‌నగర్,
ఏలూరు - 534002
సెల్ నెం: 94401 11566

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, సిద్ధాపురం గ్రామం, చిగురుపాటి వారి వీధి, డోర్‌నెం.1-75 కాపురస్తులు చిగురుపాటి లలిత, D/o.బాలరాజు అను నాకు Republic of India Passport No.V4836053 అను నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు కలదు. ది.1-9-2025 తేదీన సిద్ధాపురం ఇంటి వద్ద నుండి ఆకివీడు సెంటర్ వద్ద గల జిరాక్స్ సెంటర్‌కు జిరాక్స్ తీయించు నిమిత్తం వెళ్ళుచుండగా దారి మార్గములో మధ్యలో ఒరిజినల్ పాస్‌పోర్టు ఉన్న కవరు జారి పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిగురుపాటి లలిత, D/o.బాలరాజు, డోర్‌నెం.1-75, సిద్ధాపురం, చిగురుపాటి వారి వీధి, ఆకివీడు మండలం, ప.గో.జిల్లా.

మహారాజ శ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.1/2020

బిట్వీన్ : **ముళ్ళపూడి వెంకటలక్ష్మి** ....వాది
మరియు
ముళ్ళపూడి సీతారత్నం (ది.21.5.2021 చనిపోయారు)
ముళ్ళపూడి పల్లయ్య వగైరా ...ప్రతివాదులు

6వ ప్రతివాది : కొడాలి జానకీరత్నం, భర్త సుబ్రహ్మణేశ్వరరావు వయస్సు 60సం॥లు) గృహిణి, డోర్‌నెం.3-9, తమిరిసి గ్రామము, నందివాడ మండలం, కృష్ణాజిల్లా ,ఆంధ్రప్రదేశ్.

పైనెంబరు దావాలో6వ ప్రతివాది పై అడ్రస్‌దారు అయిన మీరు **ది.06.10.2025** తేది ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు కు హాజరై సదరు దావాకు సంబంధించి మీ యొక్క వాదనను శ్రీ కోర్టుకు సమర్పించవలసినదిగా శ్రీకోర్టు ఆదేశించడమైనది.

సదరు శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం మీరు కోర్టుకు హాజరు కానిచో సదరు దావా మీకు పరోక్షముగా తీర్మానించ బడును

తాడేపల్లిగూడెం
తేది:**15.09.2025**
దూలం రత్నశేఖర్ అడ్వకేట్
తాడేపల్లిగూడెం,సెల్ : 9666116658

PUBLIC NOTICE

Under the instructions of our client Sri Boyina Venkata Pitchaiah, S/o. Syamala Raju, R/o. D.No. 2-125, Vanudurru, Mudinepalli Mandal, Eluru District hereby inform the general public as follows:
that our client and one Polagani Naga Ranga Rao, S/o. Chenchaiah, were doing fish culture business For the Land in an extent of 19.70 acres in Sy. Nos.130,186,131,188 of Vanuduru Revenue village, Mudinepalli Mandal on lease and after 1 1/2 year, the said Ranga Rao showed the debtsby manipulating the accounts they stopped the fish culture and handed over the lands to the owners. In the mean time the said Ranga Rao stolen the cheque books of our client i.e., 51 cheque leaves numbers of the cheques as mentioned below.
Subsequently, a mediation was conducted by the elders in between them and the said Polagani Naga Ranga Rao, S/o. Chanchaiah, R/o. Mudinepalli Mandal, Eluru Distrct admitted that he is having custody of my cheques bearing Nos. 143962, 143970 and 239646 to 239665 (20) of Axis Bank Account No. 916010069972325 and cheque No. 026839 to 026858 (10) of Axis Bank cash book account number 918030024785038 and the said fact of illegal possession of the cheques is incorporated in a decument titling as OPPANDA PATRAMU, dated 17.04.2025
Our client made a complaint before the Mudinepalli police and also filed a writ petition in W.P.No. 18411/2025 before the Honble High Court against the inaction of the said police about the illegal possession of the said cheques of our client and the said Ranga Rao has cinfirmed that the above mentioned cheques are is in his possession since march, 2024. The said Ranga Rao may present the said cheques for clearance in the name his relatives iike Nuthula Dharma Raju for wrongful gain.
Therefore, our elient hereby informs the general public that the cheques bearing Nos. 143962. 143970 and 239646 to 239665 (20) of Axis Bank Account No. 916010069972325 and cheque No. 026839 to 026858 (10) of Axis Bank cash book account number 918030024785038 and promissory notes which are in the illegal possession of Polagani Naga Ranga Rao, S/o. Chenchaiah are invalid and if anyone using the said above aheques our client is not responsible and our client will be initiated the criminal proceedings against them and they will be prosecuted under the low

M. Pamulu
Advocate